



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 307 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 9 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :307 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 9 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన



- గత రాత్రి ఇరాన్‌పై భారీ దాడులు నిర్వహించామన్న ట్రంప్
- అవసరమైతే ఈరోజు అదే తరహాలో దాడులు చేస్తామని హెచ్చరిక
- ఇరాన్ తీరుతెన్నులు మారకపోవడమే కారణమని వివరణ
- టర్కీలో నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన అధ్యక్షుడు

పెన్ పవర్ డెస్క్:అమెరికా మరోసారి ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత రాత్రి భారీ దాడులు నిర్వహించామని తెలిపారు. అవసరమైతే మరోసారి కూడా అదే స్థాయిలో దాడులు చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ తీరుతెన్నులు మారకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

- మిగతా 2లో



## ఏపీ విద్యార్థులకు శుభవార్త.. డైట్ ఛార్జీలు 10% పెంపు

- హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు 10 శాతం డైట్ ఛార్జీల పెంపు
- రూ.100 కోట్లతో హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులు
- ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు, మెరుగైన వసతులకు సీఎం ఆదేశం
- ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సూచన
- పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలని కంపెనీలకు సీఎం ఆదేశం
- కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని సూచన

- మిగతా 2లో



## వైఎస్సార్ కు మరణం లేదు

- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన షర్మిల
- వైఎస్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు అందాయని ప్రశంస
- ఆయన మరణం తట్టుకోలేక 700 మంది ఆయనతో పాటే వెళ్లిపోయారని వ్యాఖ్య

- మిగతా 2లో

## ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు..

### హ్యాసంగ్‌కు లోకేశ్ కీలక ప్రతిపాదనలు

- బుసాన్‌లో హ్యాసంగ్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ
- కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ క్లస్టర్ ప్రతిపాదన
- ఏపీలో ఆర్అండ్‌డీ, ఇన్నోవేషన్ సెంటర్ కోరిన మంత్రి
- దక్షిణ భారత తయారీ క్లస్టర్‌పై ప్రత్యేక ప్రతిపాదన
- కుప్పంలో రూ.900 కోట్ల ప్లాంట్‌ను గుర్తు చేసిన హ్యాసంగ్
- ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కంపెనీ హామీ

దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్.. ప్రముఖ హ్యాసంగ్ గ్రూప్ ఉన్నత స్థాయి ప్రతినిధులతో బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌వేర్ తయారీ రంగాన్ని మరింత విస్తరించేలా పలు కీలక ప్రతిపాదనలు చేశారు.కుప్పంలో హ్యాసంగ్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు కంపెనీ ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.



అదే ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపొనెంట్, మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో దిగుమతులపై ఆధారపడటం తగ్గడంతో పాటు ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు.ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఆధారిత కస్టమైజేషన్, సస్టెయినబుల్ మెటీరియల్స్‌పై పరిశోధనలు జరిగే నెక్స్ట్ జనరేషన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్

- మిగతా 2లో



## హిందూ మనోభావాలు ముఖ్యం కాదా?

- రావణ్‌కు వైసీపీ నేతలు మద్దతు తెలుపుతున్నారంటూ ఆనం మండిపాటు
- కోట్లాది మంది హిందువుల మనోభావాలు మీకు ముఖ్యం కాదా? అని ప్రశ్న
- ఎవరైనా సరే పరిధి దాటి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

- మిగతా 2లో



## ఆ చిరునవ్వు ఎప్పటికీ మరువలేను

### నిరంజన్ మృతిపై పవన్ కల్యాణ్ భావోద్వేగం

- అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ చిన్నారి నిరంజన్ మృతి
- గత నెలలోనే హనుమకొండకు వెళ్లి నిరంజన్‌ను పరామర్శించిన పవన్
- చిన్నారి మనల్ని విడిచి వెళ్లడం జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన

పెన్ పవర్ డెస్క్:జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వీరాభిమాని, తెలంగాణలోని హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ నిన్న రాత్రి కన్నుమూశాడు. ఈ వార్త తెలియగానే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోషల్ మీడియా వేదికగా

- మిగతా 2లో

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి

- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జగన్
- తన తండ్రి ఆశీస్సులే తన ధైర్యం అంటూ ట్వీట్
- మిస్ యూ నాన్నా అంటూ భావోద్వేగం



పెన్ పవర్ డెస్క్:దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైసీపీ అధినేత జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. "మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా" అంటూ జగన్ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోలను పంచుకున్నారు.

- మిగతా 2లో

## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్: రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

- పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు ఫ్రీజ్
- కేర్‌వెల్ ఏవియేషన్ గ్రూప్‌తో లావాదేవీలపై దర్యాప్తు
- పార్టీ నిధులతో విమానం, హెలికాప్టర్ కొని లీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు. ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ–ఎన్‌సీఆర్,

- మిగతా 2లో

## ఇథనాల్‌తో నాకు రూపాయి లాభం లేదు..

### గడ్కరీ ఘాటు కౌంటర్

- ఇథనాల్‌తో తనకు లాభం లేదన్న గడ్కరీ
- ఇథనాల్ ఉత్పత్తిలో తమ కంపెనీ వాటా కేవలం 0.07 శాతమేనని వెల్లడి
- ఆరోపణలను పూర్తిగా ఖండించిన కేంద్ర మంత్రి
- వాహనాలు దెబ్బతిన్నాయని ఆధారాలు చూపాలని సవాల్
- ఫిర్యాదులు వస్తే విచారణ చేస్తామని హామీ
- తనపై కుట్ర జరుగుతోందని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:ఇథనాల్ ఇంధన విధానంపై వస్తున్న విమర్శలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తిప్పికొట్టారు. ఈ విధానం వల్ల తనకు ఎలాంటి వ్యక్తిగత లాభం లేదని స్పష్టం చేశారు. ఇథనాల్ కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయనే ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు.

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# జగన్ ధీమా ఏంటి? వచ్చే ఎన్నికల్లో గెలుద్దామంటే?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరోసారి కోటరీ గుప్పిట్లో చిక్కుకుంటున్నారు. ఆయన కూడా మాట మార్చడంలోనూ, మడమ తిప్పడంలోనూ ఆరితేరినట్లు కనిపిస్తుంది. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడుస్తున్నానని చెప్పినప్పటికీ ఆచరణలో అది కనిపించడం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో వరసగా మాట మారుస్తున్న జగన్ కు విశ్వసనీయత లేదన్న అధికార పార్టీ నేతల విమర్శలను ఎవరైనా అంగీకరించాల్సిందే. 2014 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత ప్రతిపక్ష నేతగా జగన్ రాజధాని అమరావతిని నాడు సమర్థించారు. అసెంబ్లీ వేదికగానే అమరావతిలో రాజధాని నిర్మాణానికి తన అంగీకారాన్ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో విడిపోయిన రాష్ట్రానికి ఒక మంచి రాజధాని అవసరమని కూడా జగన్ అన్నారు.

**అధికారంలోకి రాగానే...**

కానీ 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన సులవుగా మాట మార్చారు. కేవలం అమరావతిలోనే అభివృద్ధి జరిపితే మిగిలిన ప్రాంతాలు అన్యాయమైపోతాయని, అందువల్ల మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. అమరావతి, విశాఖపట్నం, కర్నూలు ను మూడు రాజధానులుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో శాసన రాజధాని, కర్నూలులో న్యాయ రాజధాని, విశాఖపట్నంలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తామని చెప్పి అదే నినాదంతో 2024 ఎన్నికలకు జగన్ వెళ్లి బోల్తా పడ్డారు. 2024 ఎన్నికలలో పదకొండు స్థానాలు దక్కి ప్రతిపక్ష హోదా కూడా అధికారికంగా దక్కించుకోలేకపోయారు. అంటే మూడు రాజధానుల ప్రతిపాదనను నాడు మూడు ప్రాంతాల ప్రజలు సమర్థించలేదన్న విషయాన్ని అర్థమయిన జగన్ మళ్లీ మాట మార్చారు.

**అమరావతికి వ్యతిరేకం కాదంటూనే...**

ఇప్పుడు అమరావతి కు వైసీపీ వ్యతిరేకం కాదంటూనే వైఎస్ జగన్ అమరావతి పేరుతో చంద్రబాబు చేస్తున్న దోపిడీ కు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు మాత్రమే వ్యతిరేకం అని పేర్కొన్నారు. ఇప్పటికే సంపద సృష్టిస్తున్న నగరాలు మావిగన్ పేరును తెరపైకి తెచ్చారు. అమరావతి ఎప్పటికీ సంపద సృష్టించలేదని, వంద సంవత్సరాలు దాటిన కష్టమేనని చెప్పుకొచ్చారు. మావిగన్ అనేది 60 లక్షలు జనాభా ఉన్న ప్రాంతమని, అమరావతిలో కేవలం 29 గ్రామాల ప్రజలు మాత్రమే ఉన్నారని కొత్త నినాదం అందుకున్నారు. 9,536 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మావిగన్ ఉంటుందని, అమరావతి కేవలం 217 చదరపు కిలోమీటర్లు మాత్రమేనని అన్నారు.అమరావతి రియల్ ఎస్టేట్ వెంచర్ మాత్రమేనని, మౌలిక సదుపాయాలు అన్నీ కలిగినది మావిగన్ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు. ఇది వినేవారికి మరో రాజకీయ అంశంగానే చూస్తారు. ఎందుకంటే అమరావతిలో ఇప్పటికే యాభై వేల కోట్ల రూపాయలతోపనులు ప్రారంభమయ్యాయి. మళ్లీ మావిగన్ ప్రతిపాదనతో ఎన్నికలకు వెళితే జగన్ అధికారంలోకి రాగలరా? అనే సందేహం వైసీపీ నేతల్లోనే వ్యక్తమవతుంది.

# ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు.. హ్వాసంగ్‌కు లోకేశ్ కీలక ప్రతిపాదనలు

- మొదటి పేజి తరువాయి

ఆర్అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు సేవలందించేలా సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఇందులో కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ కేంద్రం, విశాఖపట్నంలో డిజైన్, కార్పొరేట్, లాజిస్టిక్స్ విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే హ్వాసంగ్ ఫుట్‌వేర్‌కు చెందిన టైర్-1, టైర్-2 విక్రేతలతో ఏపీలో సప్లయర్ సమావేశం నిర్వహించాలని కోరారు.

సమావేశంలో హ్వాసంగ్ కార్పొరేషన్ బిజినెస్ సీఈవో హెయో సియోంగ్-రియోంగ్ స్పందించారు. కుప్పంలో రూ.900 కోట్ల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ నాన్-లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. అడిడాస్‌తో పాటు పలు అంతర్జాతీయ బ్రాండ్లకు ఓఈఎం సరఫరాదారుగా ఉన్న ఈ ప్లాంట్‌లో ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూలను తయారు చేయనున్నట్లు చెప్పారు.

మొదట ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని ఉత్పత్తి ప్రారంభిస్తామని, తర్వాత దేశీయ మార్కెట్‌కు కూడా విస్తరిస్తామని వెల్లడించారు. పుణే, చెన్నై, అనంతపురం జిల్లా గుడపల్లిలో ఆటో విడిభాగాల తయారీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

# వైఎస్సార్ కు మరణం లేదు

తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 'వైఎస్సార్ లెజెండరీ లీడర్. ఆయనకు మరణం లేదు' అని షర్మిల అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా కేవలం 5 ఏళ్లు మాత్రమే పని చేసినా... ఆయన చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి గడపకు అందాయని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాలను వైఎస్సార్ మనసు పెట్టి అమలు చేశారని తెలిపారు. ఆయన మరణాన్ని తట్టుకోలేక ఆ సమయంలో 700 మంది ఆయన వెంటే వెళ్లిపోయారని అన్నారు.

# హిందూ మనోభావాలు ముఖ్యం కాదా?

హిందూ దేవతలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రావణ్‌కు వైసీపీ నాయకులు మద్దతు తెలపుతున్నారంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి సచివాలయంలో మాట్లాడిన ఆయన, "కోట్లాది మంది హిందువుల మనోభావాలు మీకు ముఖ్యం కాదా? మత విద్వేషాలు రెచ్చగొడుతూ, హిందూమతాన్ని అవమానించిన రావణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దా?" అని వైసీపీ నేతలను నిలదీశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ మతాన్ని తక్కువ చేసి మాట్లాడటం, సమాజంలో విచ్ఛిన్నానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి విద్వేషాలు రెచ్చగొట్టడానికి రావణ్‌కు గానీ, మాజీ సీఎం జగన్ కు గానీ ఎవరు అధికారమిచ్చారని ఆనం ప్రశ్నించారు. ఎవరైనా సరే పరిధి దాటి మాట్లాడితే ఊరుకునేది లేదని.. నోటికొచ్చినట్లు వాగితే కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి హెచ్చరించారు.

# ఏపీ విద్యార్థులకు శుభవార్త.. డైట్ ఛార్జీలు 10% పెంపు

ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి అందించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ పెంపును వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలన్న ఆర్థిక శాఖ సూచనను సీఎం తిరస్కరించారు. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే పెంపు అమల్లోకి రావాలని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్య ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని, అందుకే వారికి అన్ని విధాలా మెరుగైన అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

సంక్షేమ శాఖల సమీక్షలో ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. హాస్టళ్ల స్థానంలో మరిన్ని గురుకులాలు నిర్మించాలని, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల మరమ్మత్తులకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు పైలట్ ప్రాజెక్టు కింద ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణకు ప్రత్యేక వైద్య విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు.పొగాకు కొనుగోళ్లపై కూడా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కిలోకు రూ.200 కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని

కంపెనీలను ఆదేశించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోళ్లు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టొద్దని హెచ్చరించారు. టొబాకో బోర్డు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అయితే అవసరానికి మించి పొగాకు సాగు కావడం, ఎగుమతులు తగ్గడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని అధికారులు, కంపెనీల ప్రతినిధులు సీఎంకు వివరించారు.

## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్: రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్లో సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది.

ఈడీ ప్రాథమిక దర్యాప్తు వివరాలు ప్రకారం, ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య కాలంలో టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లను కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేశారు. ఆ తర్వాత రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిని తిరిగి అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ వ్యూహాన్ని అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు ఏమైనా వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి, ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

# నాన్నా.. మీరే నా స్ఫూర్తి

- మొదటి పేజి తరువాయి

ఇడుపులపాయలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతితో పాటు పలువురు వైసీపీ సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరుపేదల సంక్షేమం, ఉచిత విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వైఎస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. ప్రజల హృదయాల్లో నిలిచిన నేతగా రాజన్న ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని వారు స్మరించుకున్నారు.

## ఇథనాల్‌తో నాకు రూపాయి లాభం లేదు..

- మొదటి పేజి తరువాయి

'ఇండియా టుడే'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. తమ కుటుంబానికి చెందిన చక్కెర పరిశ్రమ ఇథనాల్ విధానం కంటే ముందే ఉందన్నారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఇథనాల్‌లో తన వాటా కేవలం 0.07 శాతం మాత్రమేనని చెప్పారు. ఇంత చిన్న వాటాతో తనకు ఆర్థికంగా పెద్ద ప్రయోజనం చేకూరే అవకాశం లేదన్నారు. ఇథనాల్ విధానాన్ని తన ప్రయోజనాల కోసం రూపొందించారనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని గడ్కరీ అన్నారు. దేశ ఇథనాల్ విధానాన్ని ఒక్క వ్యక్తి నిర్ణయించలేదని చెప్పారు. ప్రస్తుతం దేశంలో సుమారు 550 యూనిట్ల ద్వారా ఏడాదికి దాదాపు 1,500 కోట్ల లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి జరుగుతోందని వివరించారు. ఇథనాల్ మిశ్రమ విధానాన్ని తాను ఒక్కడే రూపొందించలేదని గడ్కరీ స్పష్టం చేశారు. పెట్రోలియం శాఖ, కేంద్ర మంత్రివర్గం, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తాను ఇథనాల్ గురించే కాకుండా ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని ఎప్పటి నుంచో ప్రోత్సహిస్తున్నానన్నారు. దీని వల్ల ముడి చమురు దిగుమతులు తగ్గడమే కాక రైతులకు కూడా ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఇథనాల్ మిశ్రమ ఇంధనం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని ఆరోపిస్తున్న వారిని గడ్కరీ ప్రశ్నించారు. నిజంగా అలాంటి ఘటన జరిగితే డీలర్‌తో పాటు తన శాఖకు కూడా ఫిర్యాదు చేయాలని సూచించారు. విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇథనాల్ వల్ల వాహనం దెబ్బతిన్న ఇద్దరు వ్యక్తుల పేర్లు చెప్పగలరా అని కూడా ప్రశ్నించారు. మారుతీ సుజుకీ, టయోటా, టాటా మోటార్స్, మహీంద్రా వంటి సంస్థల నుంచి ఇథనాల్ కారణంగా వాహనాలు దెబ్బతిన్నట్లు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గడ్కరీ చెప్పారు. ఇటీవల టయోటా వాహనానికి సంబంధించిన ఘటనలో కూడా నీరు కలవడమే సమస్యకు కారణమని విచారణలో తేలిందన్నారు. కొత్త ఇంధన విధానానికి అనుమతి ఇచ్చే ముందు వాహనాలపై ఏళ్ల తరబడి పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. తనపై బురదజల్లేందుకు, ఇథనాల్ విధానాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని గడ్కరీ ఆరోపించారు. అమెరికా, బ్రెజిల్, జపాన్, జర్మనీ, థాయ్‌లాండ్, స్వీడన్ వంటి దేశాల్లో కూడా ఇథనాల్ వినియోగం కొనసాగుతోందని చెప్పారు. భారత్ అనుసరిస్తున్న విధానం కొత్త ప్రయోగం కాదని, ప్రపంచవ్యాప్తంగా అమల్లో ఉన్న విధానమేనని స్పష్టం చేశారు.

## ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తాం..

- మొదటి పేజి తరువాయి

టర్కీలోని అంకారాలో నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్‌పై మరోసారి సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని ప్రస్తావించారు. గత రాత్రి తీవ్ర స్థాయిలో దాడులు నిర్వహించామని, అవసరమైతే ఈ రాత్రి కూడా అదే తరహా దాడులు చేస్తామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు కొనసాగుతుండటమే దీనికి కారణమని ఆరోపించారు.ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేసిన తర్వాత కాల్పుల విరమణ కొనసాగబోదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తన దృష్టిలో చర్చలు జరపడం వృథా అని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ చర్చలు కొనసాగించేందుకు అమెరికా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అయితే వాటి ఫలితాలపై మాత్రం సందేహం వ్యక్తం చేశారు.తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధం ముదిరుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు ఐదు శాతానికి పైగా పెరిగాయి. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి.

# ఆ చిరునవ్వు ఎప్పటికీ మరువలేను

- మొదటి పేజి తరువాయి

నిరంజన్‌ను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగాన్ని ఆయన వ్యక్తం చేశారు.

"నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. కొద్దిరోజుల క్రితమే హనుమకొండలో వాళ్ల ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా నా కళ్లముందే కదలాడుతున్నాయి. అంతటి భయంకరమైన అనారోగ్యంతో పోరాడుతూ కూడా నన్ను చూడగానే ఆ చిన్నారి ముఖంలో విరిసిన చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకం. శరీరం వ్యాధితో క్షీణిస్తున్నా... మనసు నిండా కొండంత ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్నాయి. అంతటి ధైర్యశాలి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం జీర్ణించుకోలేకపోతున్నా. ఆ చిన్నారి చూపిన ప్రేమ నా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది" అంటూ పవన్ భావోద్వేగానికి గురయ్యారు.

గత నెలలోనే నిరంజన్ అనారోగ్యం గురించి తెలుసుకున్న పవన్ కల్యాణ్ స్వయంగా హనుమకొండ వెళ్లి అతడిని పరామర్శించారు. ఆ సమయంలో నిరంజన్‌ను గుండెలకు హత్తుకుని, తిరుమల ప్రసాదం ఇచ్చి, సెల్ఫీ కూడా దిగారు. తనకు ఒక కుక్కపిల్ల కావాలని అడగ్గానే... ఆ రోజే కుక్కపిల్లను పంపించారు. అంతేకాదు, "నేను 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్.. ఇద్దరం కలిసి సినిమా చూద్దాం" అని పవన్ మాట ఇచ్చారు. కానీ, ఈ లోపే చిన్నారి అనంతలోకాలకు వెళ్లిపోవడంతో ఫ్యాన్స్ ఆవేదనకు గురవుతున్నారు. మరోవైపు, బాలీవుడ్ రియల్ హీరో సోనూ సూద్ సైతం నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. ఆ కుటుంబానికి తానున్నానంటూ కొండంత ధైర్యాన్ని అందించారు.

# ఐటీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు - జిల్లా కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

జిల్లాలో ఐటీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఇందులో భాగంగా కమర్షియల్ భవనాలు, కార్యాలయ స్థలాలు, భూములు ఉన్న యజమానులు పోర్టల్ లో ఉచితంగా నమోదు చేసుకుని సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని ఆస్తుల వివరాలను సమగ్రంగా నిర్వహించేందుకు రిజిస్ట్రేషన్, మేనేజ్మెంట్ కోసం ప్రభుత్వం ఈ పోర్టల్ రూపొందించింది. ఆస్తులను విక్రయించేందుకు, అద్దెకు లేదా లీజుకు ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు దీనిలో వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. మరింత సమాచారం కోసం జిల్లా ఐటీ మేనేజర్ లక్ష్మీ దుర్గ ( ఫోన్ నంబర్ : 9182612050 ) ను సంప్రదించాలని సూచించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం విద్య సంక్షేమంపై అధికారులు దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ రాజాబాబు సూచన

### -నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల సంక్షేమం, విద్య, ఆరోగ్యం పట్ల ఎంత మాత్రమూ నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. కేవలం విద్యార్థులుగా కాకుండా తమ సొంత బిడ్డలుగా భావించి వారి సర్వతోముఖాభివృద్ధికి అధికారులు దృష్టి సారించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితో బుధవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను, గత విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో సాధించిన ప్రగతిని సంబంధిత ఉన్నతాధికారులు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో పేద బిడ్డలు ఉంటున్నారని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకోనని స్పష్టం చేశారు. ప్రవర్తన, పనితీరు సక్రమంగా లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్. ఫోన్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరిస్తున్నందున సానుకూల అభిప్రాయం కనీసం 90 శాతానికి తగ్గకుండా వచ్చేలా సిబ్బంది, అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో తరచుగా మాట్లాడుతూ విద్య, ఆరోగ్యపరమైన విషయాలలో వారి బిడ్డల పురోగతిని వివరించాలన్నారు. గత ఏడాది ' వన్ ఆఫీసర్ – వన్ ఇన్స్టిట్యూట్ ' కార్యక్రమం ద్వారా పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు రాబట్టేలా ఇప్పటినుంచే దృష్టి పెట్టాలని అధికారులకు కలెక్టర్ చెప్పారు. హాస్టళ్లలో ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, దాతల సహాయం తీసుకోవాలని ఆయన చెప్పారు. కొన్నిచోట్ల వంట మనుషుల కొరత ఉందని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని రాజాబాబు హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులు కూడా ఫీల్డ్ విజిట్ చేయటం ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్. లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల కోఆర్డినేటర్ జయ, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, ఆయా శాఖల మండల స్థాయి సంక్షేమ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.






# సింగపూర్ ఏపీ ఎన్నార్టీ కో ఆర్డినేటర్ గా చేబ్రోలు సురేంద్ర



**కందుకూరు పెన్ పవర్, జూలై 8:**

ఏపీఎన్ఆర్టీ కోఆర్డినేటర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది, వీటిలో భాగంగా ప్రకాశం జిల్లా కందుకూరు కు చెందిన చేబ్రోలు సురేంద్రను సింగపూర్ నుండి కో ఆర్డినేటర్ గా నియమించింది. సురేంద్ర గత కొన్ని సంవత్సరాలుగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ తరువాత కొన్ని వ్యాపారాలు ప్రారంభించి, స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమముల నిర్వహణలో తన వంతు కృషి చేస్తూ సింగపూర్ కు భారతదేశం నుండి వచ్చిన వారికి తనదైన శైలిలో అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్న తీరును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం చేబ్రోలు సురేంద్రను సింగపూర్ నుండి ఏపీ ఎన్ ఆర్ టి కో ఆర్డినేటర్ గా నియమించింది. దేశవిదేశాల్లోని ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం కోఆర్డినేటర్లు పనిచేయాలని, ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభ్యున్నతికి ఏపీఎన్ఆర్టీ తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, భారత ఎంబసీలు, స్థానిక ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ సేవలు అందించాలని, ఏపీ ప్రభుత్వం, ఏపీఎన్ఆర్టీ కార్యక్రమాల మేరకు ప్రవాసాంధ్రులకు సేవలు అందించాలని కొత్తగా నియమితులైన కోఆర్డినేటర్లకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగపూర్ నుండి ఏపీ ఎన్ ఆర్ టి కో ఆర్డినేటర్ గా తనను నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్ ఆర్ టి చైర్మన్ వేమూరి రవి కుమార్, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, తణుకు శాసన సభ్యులు అరిమిల్లి రాధా కృష్ణ, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, సింగపూర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులకు చేబ్రోలు సురేంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా దేవి దేవతల విగ్రహ ప్రతిష్ఠ

### *- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నాగ సత్యలత దంపతులు*





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 08**

ఒంగోలులోని బీకే ఎంక్లేవ్ లో శ్రీ అరుణాచలేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జంట నాగ శిలా మూల విగ్రహ వాయు ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నాగసత్యలత దంపతుల చేతుల మీదుగా శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారి మూల విగ్రహ వాయు ప్రతిష్ఠా మహోత్సవం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, జంట నాగ శిలా మూల విగ్రహ వాయు ప్రతిష్ఠా మహోత్సవం జరిగాయి. శ్రీ రుద్ర హోమం, బలి హరణ, కల న్యాసం, రత్న న్యాసం, యంత్రాల ప్రతిష్ట, బింబ ప్రతిష్ట, గోముఖం, పంచామృత స్నహనం, మహా కుంభం మఠంపల్లి దక్షిణామూర్తి బ్రహ్మత్వంలో వేద పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. బీకే ఎంక్లేవ్ వైస్ ప్రెసిడెంట్ పీవీ కోటేశ్వరరావు, కొణిజేటి రోశయ్యలు విగ్రహాలను అందించారు. ఈ వేడుకల్లో బీకే ఎంక్లేవ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గొట్టిపాటి ఆంజనేయస్వామి, సెక్రెటరీ అన్నం వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఏఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టీడీపి నగర అధ్యక్షులు బండారు మదన్, నగరానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# మరణం లేని.. మహానేత వైఎస్ ఆర్: అన్నా రాంబాబు





**మార్కాపురం పెన్ పవర్ జూలై8**

వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశలు, ఆశయాలు సజీవంగా ఉన్నాయని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలు అన్నా రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలసి స్థానిక గడియారం సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా పార్టీ నేతలు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు. ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నాయన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్ళుగా భావించి తపించిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. తండ్రి స్ఫూర్తి, ఆదర్శాలతో వైఎస్సార్ ఆశయాల సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదల గురించి ఆలోచించి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తుచేశారు. ఒక వ్యక్తి మనల్ని వదిలి 17 సంవత్సరాలైనా, ఈరోజు కూడా ఆయనను తలచుకుని కన్నీరు పెడుతున్నారంటే ప్రజల గుండెల్లో ఆయన ముద్ర ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని అన్నారు. పై లోకంలో ఉన్న మహనీయుడు రాజశేఖర రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంపూర్ణ ఆశీస్సులు జగన్ మోహన్ రెడ్డికి ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా మళ్లీ జగన్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. వైఎస్సార్ ఆశయాలు, దీవెనలతో జగన్ మోహన్ రెడ్డి తిరిగి జనరంజకమైన పాలన సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, కొండేపి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు సంషీర్ అలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లం చర్ల బాల మురళి క్రిష్ణ , మండల అధ్యక్షులు చెంచు రెడ్డి, పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షేక్ సలీం , కంది ప్రమీలా రెడ్డి, రోజ్ లిడియా నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులు భద్రత ప్రమాణాలు పాటించాలి

### పెన్ పవర్ కథనానికి స్పందన

### పాఠశాల,కళాశాలల బస్సులు తనిఖీ చూసిన అధికారులు

### విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు






**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 8**

మార్కాపురంలో ప్రైవేటు పాఠశాలల బస్సులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి 'పెన్ పవర్ దినపత్రిక' తనవంతుగా చేసిన ప్రయత్నం సఫలీకృతం అయ్యింది. ఈ నెల నాలుగవ తేదీన "విద్యార్థుల జీవితాలతో చెలగాటం" అనే కథనం ప్రచురించడంతో స్పందించిన అధికార యంత్రాంగం స్పందించింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పెన్ పవర్ ప్రతినిధికి ఫోన్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ పర్యవేక్షణలో రూరల్ ఎస్సై వేమన, ట్రాఫిక్ ఎస్ఐ ఆరోన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు సంయుక్తంగా విద్యార్థుల కోసం వినియోగిస్తున్న పాఠశాలల, కళాశాల బస్సులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. బస్సులను అతివేగంతో నడపకూడదని, సామర్థ్యానికి మించి విద్యార్థులని ఎక్కించకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, బద్ధత పరిణామాలను తప్పనిసరిగా పాటించాలని పాఠశాలల కళాశాలల యజమాన్యానికి, డ్రైవర్లకు సూచించారు. నియమ నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు సూచించారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్


PEN POWER 24 NEWS | పెన్ పవర్ | తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు

**విద్యార్థుల జీవితాలతో చెలగాటం..!**

నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల బస్సులు

బస్సు ముందు భాగంలో అద్దం లేకుండానే రోడ్డుపైకి బడి బస్సు

బస్సులో సుమారు 50 మందికి పైగా విద్యార్థులు

పిల్లల ప్రాణాలతో చెలగాటం వద్దని తల్లిదండ్రుల వేడుకోలు

పట్టించుకోని ఆర్టీవో అధికారులు

మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 4



epaper.penpower.in | 2026-07-05 | Page: 3
For more details, visit epaper.penpower.in

# నేడు పొందూరులో కలెక్టర్ పల్లెనిద్ర

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**



ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ‘ పల్లెనిద్ర ‘ కార్యక్రమం గురువారం టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ఉంటుంది. సాయంత్రం ఆరు గంటలకు పొందూరు గ్రామంలో ప్రజలతో కలెక్టర్ ప్రత్యేకంగా సభ నిర్వహించి ముచ్చటిస్తారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్న తీరుపై స్థానికులతో మాట్లాడతారు. మండలంలోని ఇతర గ్రామాలకు కూడా జిల్లాస్థాయి అధికారి ఒకరు అదే రోజు ఉదయం వెళ్లి స్థానిక సమస్యలు, పథకాలు అందుతున్న తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీస్తారు. సాయంత్రం పొందూరులో ఈ విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి వారు తీసుకువస్తారు. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై సంబంధిత జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేస్తారు. పొందూరులో నిర్వహించే ‘ పల్లెనిద్ర ‘ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

# చోళవీడు మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన యం ఈ ఓ యస్ కె మొయినుద్దీన్..





**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

రాచర్ల మండల విద్యాశాఖాధికారి -1 యస్.కె.మొయినుద్దీన్ చోళవీడు మోడల్ ప్రైమరీ స్కూల్ ను బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తరగతి వారీగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు రెడీ నెస్ ప్రొగ్రాం, నెలవారీ సిలబస్ గురించి సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచి చూసి పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్ర మోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హైస్కూల్ ను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు విద్యా సంవత్సరం మొదటి నుండి ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని తెలియజేశారు..ఈ పాఠశాల నుండి రెండు త్రిబుల్ ఐ టి సీట్లు పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఓటర్ల జాబితా సవరణ, డిజిటలైజేషన్

### బి.ఎల్.వో లతో సమావేశమైన తహసీల్దార్ సింగారావు





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 08:**

అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. జే. పంగులూరు మండలం, బూదవాడ, చందలూరు పంచాయతీల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పంగులూరు తహసీల్దార్ సింగారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బూత్ లెవెల్ అధికారులతో (బీఎల్ఓ) సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని, జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**67 శాతం పూర్తయిన డిజిటలైజేషన్..**

మండలం మొత్తం 39,757 మంది ఓటర్లకు సంబంధించి వంద శాతం ఈ-ఎఫ్ ఫారాల పంపిణీని ఇప్పటికే పూర్తి చేశారు. ఇప్పటి వరకు 67 శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పనులు పూర్తయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇంకా డిజిటలైజేషన్ పూర్తికాని మిగిలిన ఓటర్లు తమ వద్ద ఉన్న ఈ-ఎఫ్ ఫారాలను త్వరగా స్థానిక బీఎల్ఓలకు అందజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన వారి వివరాలు, డబుల్ ఓట్లను జాబితా నుంచి వెంటనే తొలగించుకోవాలని సూచించారు. “అర్హత ఉన్న ఏ ఓటరు పేరు తొలగించబడదు, అనర్హత గల ఓటు జాబితాలో ఉండకూడదు” అనే నినాదంతో ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ప్రతి వీవోఏ 20 మంది మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలి

## శ్రీనిధి ద్వారా రూ.3 లక్షల వరకు రుణాలు..

## వెలుగు కార్యాలయంలో వీవోఏల సమావేశంలో అధికారుల దిశానిర్దేశం.

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 08:**

అద్దంకి మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం వీవోఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు, ఎల్సీ భాస్కర్ హాజరై, మహిళా సంఘాల బలోపేతం, రుణాల పంపిణీ, రికవరీ తదితర అంశాలపై వీవోఏలకు పలు కీలక సూచనలు, దిశానిర్దేశం చేశారు. ప్రతి నెలా 15వ తేదీలోపు తప్పనిసరిగా మహిళా సంఘాల (గ్రూప్) సమావేశాలు, అలాగే 16 నుంచి 22వ తేదీలోపు వీవో సమావేశాలు జరిగేలా వీవోఏలు చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి గ్రూపునకు రుణాలు అందేలా చూడటంతో పాటు, తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించేలా వీవోఏలు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. సీసీలు, వీవోఏలు ఎల్లప్పుడూ గ్రూపుల సభ్యులకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిర్దేశించిన బ్యాంక్, శ్రీనిధి రుణాల లక్ష్యాలను (టార్గెట్స్) సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

**మహిళా వ్యాపారవేత్తల తయారీకి పెద్దపీట.**





మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి వీవోఏ తమ పరిధిలో కనీసం 20 మంది మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలని అధికారులు సూచించారు. ఇలా ఎంపిక చేసిన మహిళలకు వ్యాపారాలు చేసుకునేందుకు ‘శ్రీనిధి’ నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందజేస్తామని తెలిపారు. అయితే, ఆ రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించేలా వీవోఏలు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు, ఎల్సీ భాస్కర్, కార్యాలయ అకౌంటెంట్, సీసీలు, వీవోఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

## రాష్ట్ర బి.సి.సంక్షేమ సంఘము ప్రధాన కార్యదర్శి జాడి.శ్వేత




**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కోరుతున్న బీసీలకు రాష్ట్ర ఎన్డీఏ సర్కారు, ఎన్నికల వాగ్దానం 34 శాతం మేరకైనా, స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా అమలు జరిపించాలని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత కోరారు. బుధవారం “స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు -విజయవాడ మహా ధర్నా” అంశంపై జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం:3 ద్వారా నియామకమైన డెడికేటెడ్ కమిషన్, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఏ మాత్రం దోహదపడదన్నారు. కేవలం బీసీల స్థితిగతుల అధ్యయనం,బీసీ కులాల వారీగా సమగ్ర జనగణన సేకరణ, ఆపై బీసీ రిజర్వేషన్ల శాతం ప్రభుత్వానికి తెల్పడమే కమిషన్ బాధ్యతగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు ఆర్డర్, బీసీ రిజర్వేషన్ల పెంపుకు ప్రధాన అవరోధంగా ఉందన్నారు. పెరిగిన ఎస్సీ ఎస్టీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల శాతం పెరుగుతున్నందున, సుప్రీమ్ 50 శాతం పరిమితి నుండి ఆ శాతం సంఖ్య తీసివేస్తే వచ్చే సంఖ్యాపర శాతమే బీసీలకు కేటాయించబడే రిజర్వేషన్లన్నారు.ఈ కారణంగానే ఏపీలో గత స్థానిక ఎన్నికలు 34 శాతంతో కాకుండా 24 శాతంతోనూ, తెలంగాణ ప్రభుత్వం వాగ్దానం చేసిన 42 శాతంతో కాకుండా కేవలం 22 శాతంతో స్థానిక ఎన్నికలు జరిపించడం మనకు తెలిసిందే.50 శాతం సుప్రీం పరిమితిని అధిగమించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి,రాజ్యాంగ సవరణ జరిపించి,బీసీ రిజర్వేషన్ల పెంపుతో సామాజిక న్యాయ మందించాలన్నారు. అలా పెంచిన రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగం షెడ్యూల్-9 లో చేర్పించి సంపూర్ణ రాజ్యాంగ రక్షణ కల్పించాలని రాష్ట్ర డబలింజన్ సర్కారుకు విజ్ఞప్తి చేశారు. ఇంకా 3,4 శాతం కూడా లేని ఆధిపత్య కులాల పేదల కంటూ ఎవరూ అడక్కుండానే కేంద్ర ప్రభుత్వం 103 వ రాజ్యాంగ సవరణ చేయించి మరీ “ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల” పేరిట చట్టం చేసి దేశవ్యాప్తంగా అమలు జరిపిస్తున్న తరహాలోనే,సుప్రీం 50 శాతం పరిమితిని మరో రాజ్యాంగ సవరణ ద్వారా రద్దు పరచి, జనాభా దామాషాల మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునేలా ప్రత్యేక చట్టం చేయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఇటీవల అమరావతినే చట్టబద్ధ రాజధానిగా మూడు రోజుల్లో పార్లమెంటుచే చట్టం చేయించిన రాష్ట్ర ప్రభుత్వం, అదే తరహాలో బీసీలకు జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థలలో చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించి చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు కేసన.శంకరరావు హైకోర్టులో వేసిన పిల్ తేలకుండానే, మూడవసారి మళ్లీ డెడికేటెడ్ కమిషన్ గడువు ఈనెల 20కి పెంచిన వేళ,మరో పక్క స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమంటూ ప్రభుత్వ న్యాయవాది ఏజీతో హైకోర్టుకు చెప్పించడం ప్రభుత్వ ద్వంద్వనీతికి నిదర్శనంగా ఉందన్నారు.”మా ప్రయత్నం మేము చేశాం.. కోర్టులు ఒప్పుకోవడం లేదనే... సాకుతో” ప్రభుత్వం అన్యాయం చేస్తుందేమోనని బీసీ సమాజం అనుమానిస్తుందన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకునే ఉద్యమమే శరణ్యంగా భావించి ఈ నెల 10న విజయవాడ ధర్నా చౌక్ లో “బీసీల మహా ధర్నా” కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బి.సి. కులాల వారు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో 139 కులాల రాష్ట్ర జనరల్ సెక్రటర్ ఓ.వెంకటయ్య యాదవ్,గిద్దలూరు పట్టణ బి.సి.సంక్షేమ సంఘము అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు, శాలివాహన నాయకులు యడవల్లి.వెంకట నారాయణ,గౌడ సంఘం నాయకులు పాణ్యం రవి ఇతర బి.సి. నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ కీర్తి, ప్రతిష్టలు చిరస్మరణీయం

### పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకలు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని గిద్దలూరులో వైసిపి కార్యకర్తల సందడి నెలకొంది. ఎర్రగొండపాలెం పరిశీలకుడు వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పట్టణంలో కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం రాచర్ల గేట్ సెంటర్లోని వైయస్ రాజశేఖర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 108 అంబులెన్సులతో పాటు జల యజ్ఞం పేరిట తాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో ఎంతో మంది పేద విద్యార్థులకు మేలు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని అన్నారు. 2029 ఎన్నికలలో మరో మారు సీఎంగా జగనన్నను చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రవీణ్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు పేదల పెన్నిధి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

**దర్శి జులై 8 పెన్ పవర్ :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, సంక్షేమ పాలనకు చిరునామా, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ వేడుకల్లో ఆల్ ఇండియా అన్ఆర్గనైజ్డ్ వర్కర్స్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ కేకేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి పాల్గొని మహానేత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్ఆర్ ప్రజల సంక్షేమం కోసం చేసిన అపూర్వ సేవలను, రైతులు, పేదలు, మహిళలు, యువత, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను నాయకులు స్మరించుకున్నారు. వైఎస్ఆర్ ఆశయాలు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని, ఆ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి డాక్టర్ వైఎస్ఆర్ 77వ జయంతి కేక్‌ను కట్ చేసి, రాష్ట్ర అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డికి స్వయంగా కేక్ తినిపించి ఆప్యాయంగా అభినందించారు. అదేవిధంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా



రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆయన ధర్మపత్ని శ్రీమతి వైఎస్ విజయమ్మ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లు, రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చూపిన ప్రజాసేవా మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు అంకితభావంతో పనిచేస్తామని ఈ సందర్భంగా నాయకులు పునరుద్ఘాటించారు.

# అల్లినగరం హై స్కూల్ జూనియర్ అసిస్టెంట్ వీరారెడ్డికి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి.

### ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు.

### వీరారెడ్డికి ఘన వీడ్కోలు పలికిన అల్లినగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు.



**కొమరోలు పెన్ పవర్ జూలై 8**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సిహెచ్ వీరారెడ్డికి సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి కల్పిస్తూ జిల్లా శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలీనగరం హైస్కూల్లో వీరారెడ్డి గత మూడు ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. కాగా ఆయనకు సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి కల్పిస్తూ ఒంగోలులోని జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆ మేరకు వీరారెడ్డి బుధవారం రిలీవ్ అయ్యారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని అలినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మామిడి పద్మజ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వీరారెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్ రాజు, హరి కుమార చౌదరి, చంద్రమోహన్, శివరాం కృష్ణమూర్తి, ఆదిలక్ష్మి, ఉమ్మడి శ్రీనివాసులు, బోధనేతర సిబ్బంది ఫకీరయ్య అశ్విని దేవి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ను కలిసిన టిడిపి నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**



గిద్దలూరు నియోజకవర్గం లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను పరిశీలించడానికి విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ బాబు ని తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలతో సన్మానించార ఈ సందర్భంగా క్రిష్ణ కిశోర్ మాట్లాడుతూ నియోజకవర్గశీలో అర్హులు అయిన లబ్ధిదారులు అందరికీ ఇళ్లు మంజూరు చేయాలని అన్ని లే అవుట్ లలో అంతర్గత రహదారులు, నీటి వసతి కల్పిశీచుటకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్ డి ని క్రిష్ణ కిశోర్ రెడ్డి కోరినారు ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బంది , తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ ఆర్





**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 8**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పుల్లల చెరువు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన అందించిన సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేత అని కొనియాడారు. వైద్య విద్య పూర్తి చేసిన అనంతరం కేవలం ఒక రూపాయి ఫీజుతో పేదలకు వైద్య సేవలు అందించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అదే సేవాభావంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వేలాది కుటుంబాలకు వరంగా మారిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితులు లేకుండా చేసి, నిరుపేద విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ వంటి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, 104 వైద్య సేవలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక భద్రత కల్పించే పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా వైఎస్సార్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా భావించి ప్రతి వర్గానికి మేలు చేసే నిర్ణయాలు తీసుకున్న నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర పంచాయితీ రాజ్ వైస్ ప్రెసిడెంట్ భూమి రెడ్డి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వాగ్య నాయక్, వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోర్లకుంట జానకీ రఘు, చాపమడుగు మాజీ సర్పంచ్ సత్తి రెడ్డి, నాయుడు పాలెం మాజీ సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, మల్లపాలెం మాజీ సర్పంచ్ రమణ రెడ్డీ, మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ ఆవుల రమణ రెడ్డీ, చరణ్ రెడ్డి, వైసీపీ మండల మహిళ అధ్యక్షురాలు షర్మిల, నాసర్ రెడ్డి, వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు కంచర్ల దినేష్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2026-27 ఈ-పంట నమోదు పంటల భీమా (ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన) పై అవగాహన

**మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 8**

ఖరీఫ్ 2025-26 కి సంబందించి ఈ-పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది. రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాదికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి , అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర , సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయలు అందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు. ఖరీఫ్ 2026-27 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు , ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు. పంట భీమా కంది, సజ్జ, మినుములు, నువ్వులు, ఎండు మిరప కి 31 జూలై వరకు వరి పంట కి ఆగస్టు15 వరకు గడువు తేదీ అని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ, సి ఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకి ఎకరాకి రూ. 860/-, కంది పంట కి ఎకరాకి రూ. 430/-, సజ్జ పంటకి ఎకరాకి రూ. 156/- మినుములు కి రూ. 205/-, నువ్వులు కి రూ. 180/-, ఎండు మిరప కి ఎకరాకి రూ. 4500/- ఎకరాకి కట్టి పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు.

## విద్యుత్ పనుల్లో వేగం.. అత్యాధునిక యంత్రాల ప్రారంభం





**గిద్దలూరు పెన్ పవర్ జూలై 8**

గిద్దలూరు పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'పోల్ లిఫ్టింగ్ మిషన్', 'డిగ్గర్' యంత్రాలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో అత్యాధునిక యంత్రాల వినియోగం ఎంతో అవసరమని పేర్కొన్నారు. "ఈ యంత్రాల రాకతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మరమ్మతు పనులు వేగవంతం కావడమే కాకుండా, సిబ్బందిపై పని భారం గణనీయంగా తగ్గుతుందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజల నుంచి వచ్చే విద్యుత్ సమస్యల ఫిర్యాదులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈఏ శేషగిరి రావు, ఏఈ నారాయణరెడ్డి, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్ఆర్

*ఉలవపాడులో ఘనంగా వైయస్సార్ 77వ జయంతి వేడుకలు.*

*విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన పోతురాజు.*





**ఉలవపాడు, పెన్ పవర్, జులై 08:**

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్ఆర్ అని మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి బుధవారం మండల వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉలవపాడు వైయస్సార్ విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వైయస్సార్ ను స్మరించుకుంటూ, ఆయన సేవలను కొనియాడారు. మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో 'పెద్ద కొడుకు'గా నిలిచిన ఆయన సంక్షేమ పాలన, చేసిన అభివృద్ధి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించిన గొప్ప నాయకుడని, ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి, జలయజ్ఞం పేరుతో వ్యవసాయానికి, తాగునీటికి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించారని, పావలా వడ్డీతో మహిళా సంఘాలకు ఆర్థిక భరోసాను ఇచ్చారని, ముఖ్యంగా 108 వంటి సేవలు ప్రజలకు ఎంతో చేరువ అయ్యాయని ఆయన అన్నారు. రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పోతురాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు వేమూరి వెంకటేశ్వర్లు (వెంకన్న), వెలిచెర్ల చంద్రశేఖర్, జమ్ము మాదవ, కట్టా శ్రీనివాసులు, షెక్ సంధాని భాషా, షెక్ ఖాదర్ భాషా (కొ-అప్షన్ సభ్యులు), యంపిపి ప్రతినిధి వాయిల తిరుపతి, యంపిటిసి రాధా మాధవి, నియోజకవర్గ నాయకులు పాలవెల్లి అమర్నాథ్ రెడ్డి, మర్లపాటి అధాం, మండల నాయకులు వాకా సురేంద్ర రెడ్డి, అమ్మనబ్రోలు వెంగళరావు, సయ్యద్ దస్తగిరి, సాహెబ్ పోత్తూరి, బాలబ్రహ్మయ్య, అంచుపోగు సురేష్, స్వయంపాకల వెంకట శ్రీరాం, చంద్రమౌళి, లేళ్లపల్లి చంద్రశేఖర్, మానం సుబ్బారావు, చేజెర్ల వెంకట్రామిరెడ్డి, సయ్యద్ సాహుల్ టౌన్ అధ్యక్షులు, సయ్యద్ సుల్తాన్ షరీఫ్, అమరనేని శ్రీనివాసుల నాయుడు, దాసరి రాము, దాసరి తిరుపాలు, లక్కంరాజు శ్రీనివాసరాజు, నాళం లక్ష్మీనారాయణ, ఎర్రజొన్న మాధవ, జంపని అనురాధ, ఎద్దు కోటేశ్వరరావు, కోచర్ల వెంకటేశ్వర్లు, షేక్ రహమీత్ భాషా, షెక్ మున్నా భాషా, వాయుల ప్రసాద్, శెట్టిపల్లి సుకుమార్, ఆలూరి ఏసు, జమ్ము మనోజ్ కుమార్, కావూరి మోషే, మర్లపాటి మోషే, మర్లపాటి సుమన్ నాయుడు, అంకయ్య, గొల్లపోతు వెంకటరమణయ్య, సోషల్ మీడియా అలూరి రవి, వివిధ గ్రామాల నుండి వచ్చిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలను తెలియజేశారు.

## కోవిలంపాడులో రెండు వర్గాలుగా వైయస్సార్ జయంతి వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 8**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు మంగళవారం వైఎస్సార్సీపీకి చెందిన రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రెటరీ దుగ్గిరెడ్డి జయరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ బుజ్జి రెండు వర్గాల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించబడటం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా తమ తమ వర్గాలతో విడివిడిగా జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వర్గాల నాయకులు వేర్వేరుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు రైతు, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను స్మరించుకున్నారు. తర్వాత కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అయితే ఒకే పార్టీకి చెందిన నాయకులు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం స్థానిక వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులను అయోమయానికి గురి చేసింది. ప్రతిపక్షంలో ఉండి పార్టీ కార్యక్రమాలు ఐక్యంగా నిర్వహించాల్సిన సమయంలో రెండు వర్గాలుగా విడిపోయి జయంతి వేడుకలు జరపడం పలువురు పార్టీ శ్రేణుల్లో అసంతృప్తికి దారితీసినట్లు తెలుస్తోంది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా వ్యవహరించడం వల్ల పార్టీకి నష్టమే తప్ప లాభం ఉండదని, రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావాలంటే నాయకుల మధ్య సమన్వయ ఐక్యత అవసరమని స్థానిక నాయకులు మధ్య సమన్వయం ఐక్యత అవసరమని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు ఈ నేపథ్యంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించి గ్రామంలో నెలకొన్న వర్గ విభేదాలను పరిష్కరించి పార్టీ నాయకులు కార్యకర్తలను ఒకే వేదికపై తీసుకురావాలని , భవిష్యత్తు రాజకీయ వ్యూహాల విషయంలో సమిష్టిగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు నాయకులు కోరుతున్నారు మండల రాజకీయ నాయకులలో కూడా చర్చనీయాంశంగా మారింది పార్టీ అధిష్టానం ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేసి చూడాలి వేరువేరు కార్యక్రమాలలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో ప్రధానమంత్రి విశ్వకర్మ రుణ మేళా - లీడ్ డిస్ట్రిక్ట్ డి. రమేష్

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

ప్రధానమంత్రి విశ్వకర్మ రుణమేళాను ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి. రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రుణ మేళా యొక్క ముఖ్య ఉద్దేశం ఎవరైతే ఇప్పటికే పీఎం విశ్వకర్మ పథకం కింద రుణానికి దరఖాస్తు చేసి ఏదైనా నిర్దిష్ట కారణం చేత బ్యాంకు శాఖలు పరిగణలోకి తీసుకోలేకపోయారో వారందరూ ఈ రుణ మేళాలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. గతంలో తిరస్కరణకు గురైన రుణ దరఖాస్తులకు తిరిగి పరిశీలించడం పెండింగ్లో ఉన్న దరఖాస్తులు వేగవంతంగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం 9వ తేదీ ఒంగోలు యుబిఐ ప్రాంతీయ కార్యాలయంలో, 10వ తేదీ ఒంగోలు కెనరా బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో, ఆయా బ్యాంకుల లబ్ధిదారులకు రుణ దరఖాస్తులు పునః పరిశీలన జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 14వ తేదీన చీమకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో, 15వ తేదీ దర్శి ఎంపీడీవో కార్యాలయంలో కూడా ఈ రుణమేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.రమేష్ తెలిపారు. రుణ మేళా కు హాజరయ్యే లబ్ధిదారులు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకి అనుసంధానమైన మొబైల్ ఫోను, పాన్ కార్డు, ప్రధానమంత్రి కర్మ యోజన కింద శిక్షణ పొందిన సర్టిఫికెట్, దరఖాస్తు ఫారం లో నమోదు చేయబడిన బ్యాంకు ఖాతా పాస్ బుక్ వెంట తెచ్చుకోవాలన్నారు.

## మేదరమెట్ల నూతన ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబు.

**చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



**అద్దంకి, ఆర్.సి (పెన్ పవర్) జూలై 08**

అద్దంకి రూరల్ సర్కిల్ పరిధిలోని, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా టి.రమేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మర్రిపూడి ఎస్.ఐ గా పనిచేస్తున్న ఆయనను ఇక్కడికి బదిలీ చేస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు శనివారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారికంగా విధుల్లో చేరిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలి..:** పోలీసులు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని ఎస్.ఐ రమేష్ బాబు స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, అన్యాయం జరిగినా భయపడకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తనను సంప్రదించవచ్చని సూచించారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

**అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.**

స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, పేకాట, అక్రమ మద్యం లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అసాంఘిక శక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్**



**మార్కాపురం పెన్ పవర్ జూలై 8**

ఈనెల 11వ తేదీన మైనార్టీ యువత కోసం మెగా జాబ్ మేళా విజయవాడ నగరంలో వన్ టౌన్ లోని షాజహూర్ ముసాఫిర్ ఖానాలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్ తెలియజేశారు. మంగళవారం స్థానిక తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ నేతుత్వంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారుగా 70కి పైగా జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి మైనార్టీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ హుస్సేన్ ఖాన్, షేక్ ఖాసిం వలి, సోను, సయ్యద్ గఫర్, డి కాసిం, షేక్ హసన్ భాష, షేక్ తాజ్ హుస్సేన్, మస్తాన్ పాల్గొన్నారు.

## మణికేశ్వరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**73 మందికి పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ.**

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 08:**

అద్దంకి మండలం, మణికేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాయి ప్రాథమిక కంటి హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్. కరిముల్లా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి మసకలు, చత్వారం, గ్లాకోమా వంటి వివిధ కంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా మొత్తం 73 మందిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, తెదేపా నాయకులు మాధ్యూస్, ఆదినారాయణ, బడావలి, బలరామిరెడ్డి, మౌలాలి, పాంటింగ్, అబ్రహాం, ఫకీర్, మంగయ్య, సుధా తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రీజర్ బాక్స్ బహుకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్




**కందుకూరు పెన్ పవర్, జూలై 8**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత స్వర్గీయ డాక్టర్ కంచర్ల రామయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు ఫ్రీజర్ బాక్స్ ను కంచర్ల ఫౌండేషన్ తరుపున ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఫ్రీజర్ బాక్స్ ను అందజేశామని తెలిపారు. తన తండ్రి గారు బ్రతికి ఉన్న సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఎంతోమంది పేద విద్యార్థులకు చదువు విషయంలో సహాయ సహకారాలు అందించారని అన్నారు. సేవ చేయడం అంటే తన తండ్రి కి ఎంతో ఇష్టమని అందువలన తన తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రీజర్ బాక్స్ ను కంచర్ల ఫౌండేషన్ తరఫున తన సోదరుడు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్, తాను కలసి అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ఇంద్రాణి,గుర్రం మధు, చక్కా వెంకట కేశవరావు, గుడిపూడి ప్రసాద్, బ్రహ్మ రూప్, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి. గురుకుల పాఠశాల మంజూరుతో విధ్యాభివృద్ధి దిశగా గిద్దలూరు

### బి.సి భవనం పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జులై8**

గిద్దలూరు నియోజకవర్గానికి బి.సి. గురుకుల పాఠశాల మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హర్షంవ్యక్తం చేశారు, పాఠశాల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన భవనం , పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గిద్దలూరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, బి.సి. గురుకుల పాఠశాల ఏర్పాటు ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి - ప్రిన్సిపాల్ సి. శివరాం

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

పి.యమ్. శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు లో 2027-28వ విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశము పొందేందుకు అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్ లో అప్ లోడ్ చేసుకునేందుకు ఈనెల 31 చివరి తేదీ గా పి.యమ్. శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ సి. శివరాం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒంగోలు, చీరాల, కందుకూరు,అద్దంకి, వేటపాలెం, గుడ్లూరు వోలేటివారిపాలెం, పొన్నలూరు, లింగసముద్రము, సింగరాయకొండ, ఉలవపాడు, టంగుటూరు, జరుగుమల్లి, కొండె పి,చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, కొత్తపట్టణము,సంతమాగు లూరు,కోరిశపాడు, జె.పంగులూరు, మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, చిన్న గంజాము, దర్శి, తాళ్ళూరు, ముండ్లమూరు, దొనకొండ, కురిచేడు, 34 మండలాల నుండి ప్రభుత్వ, ప్రభుత్వము చే గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుచున్న (2026-27) విద్యార్థులనుండి నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములను ఆన్ లైన్ ద్వారా మాత్రమే కోరుతున్నట్లు తెలిపారు. డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములను 5వ తరగతి చదువుచున్న పాఠశాల ప్రధానోపాధ్యాయునిచే దృవపరచి ఆన్ లైన్ లో మాత్రమే ఉచితముగా అప్ లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో దరఖాస్తు ఫారములను అప్ లోడ్ చేసేందుకు మొబైల్, లాప్ టాప్, టాబ్లెట్ మొదలగు వాటిని ఉపయోగించుకొనవచ్చు అని పేర్కొన్నారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేటప్పుడు నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములో పొందుపరచిన నియమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించి అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్లోడ్ చేసేటప్పుడు నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములో పొందుపరచిన నియమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించి అప్లోడ్ చేయాలని సూచించారు. 3 వ తరగతి (2024-2025) 4వ తరగతి (2025-2026),5 వ తరగతి (2026-2027), ప్రభుత్వ, ప్రభుత్వముచే గుర్తింపు పొందిన పాఠశాలలో ఉత్తీర్ణత పొంది ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు దారుల పుట్టిన తేదీ 01-05-2015 నుండి 31-07-2017 తేదీ లోపు ఉండాలని తెలిపారు. నవంబర్ 28 న పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరములకు కోసం వెబ్ సైట్ లను చూడాలని, పైన తెలిపిన వెబ్ సైట్ ద్వారా మాత్రమే అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ సి. శివరాం సూచించారు.

# మహానేత వైయస్సార్‌ను నేటికీ మరువజాలం - బుర్రా మధుసూదన్ యాదవ్

**కందుకూరు పెన్ పవర్, జూలై 8:**

మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి, జలయజ్ఞ సృష్టికర్త,పేదల పాలిట పెన్నిధి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని కందుకూరు పట్టణములోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర వైయస్సార్ పార్టీ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ. మహానేత వైయస్సార్ ను నేటికీ మరువజాలం అని ఆయన ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు. జలయజ్ఞం పేరుతో భారీ ప్రాజెక్టుల నిర్మించి రాష్ట్ర రైతాంగాని ఆదుకున్న మహానుభావుడు ఉచిత కరెంటు అందించి వ్యవసాయాన్ని పండగ చేసిన మహానేత, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తోటి చదువులను అందించి విదేశాలకు ఉద్యోగరీత్యా పంపించిన ఘనుడు వైఎస్సార్ అని కొనియాడారు. ముస్లిం మైనార్టీలకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన వైఎస్ఆర్ సేవలు మరువలేనివని అన్నారు. కందుకూరు నియోజకవర్గ దాహార్తిని తీర్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ





ప్రాంత ప్రజలు సదా స్మరించుకుంటూ నే ఉంటారని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు వింటేనే సంక్షేమం అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ప్రతి పౌరుడికి ఓటు కల్పించే విధంగా చేయాలని అన్నారు. జయంతి కార్యక్రమాలను గ్రామాల్లో, పట్టణాల్లో,మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని తెలియజేశారు. ముందుగా మహానేత విగ్రహానికి గజ మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 77 కేజీల భారీ కేకులు కట్ చేసి జయంతి నివాళులర్పిస్తూ మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ రఫీ, అనుమోలు లక్ష్మీనరసింహం, తోకల కొండయ్య, చీమల వెంకట రాజా, అప్పనబోయిన రాజేష్, గణేశం గంగిరెడ్డి, ఉప్పుటూరి నాగేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరావు, రావులకొల్లు బ్రహ్మానందం, కట్టా హనుమంతరావు, గేరా మనోహర్, పాశం కొండయ్య, వల్లూరి. కోటేశ్వర రావు, షేక్ రహీం, పల్నాటి చెన్నయ్య, తుళ్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంతలక్ష్మి, తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ప్రశ్న రావణ్ పై ఉపా చట్టాన్ని ఉపసంహరించాలి

### - డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

ప్రకాశం జిల్లా ఒంగోలు లోని కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం నాడు జర్నలిస్ట్ ప్రశ్న రావణ్ పై అక్రమంగా బనాయించిన ఉపా చట్టాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం, ప్రజా సంఘాల ఐక్య వేదిక,ఏపీ యూట్యూబ్ న్యూస్ ఛానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవి సంఘీభావం తెలిపారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు, ప్రభుత్వ విధానాలను ఎండగట్టినందుకు జర్నలిస్ట్ ప్రశ్న రావణ్ పై ఉపా వంటి కఠిన ఉగ్రవాద నిరోధక చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమని డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫోరం లీగల్ అడ్వైజర్ నూక తోటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి డి ఆర్ ఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఓపిడిఆర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రశ్న అడగడం జర్నలిస్ట్ హక్కు. అవినీతిని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకు ఒక జర్నలిస్టుపై ఉపా కేసు పెట్టడం అంటే ప్రెస్ స్వేచ్ఛను గొంతు నొక్కడమే. ఇది ప్రజాస్వామ్యానికి చేస్తున్న పెద్ద అవమానం" అని మండిపడ్డారు."ప్రశ్న రావణ్ పై ఉన్న అన్ని అసత్య కేసులను వెంటనే ఎత్తివేసి జర్నలిస్ట్ ప్రశ్న రావణ్ పై బనాయించిన ఉపా కేసును వెంటనే రద్దు చేయాలని ఏపీ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి కోరారు.జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టే పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి.ప్రెస్ స్వేచ్ఛను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలనీ డిజెఎఫ్ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ నిరసనలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు,సీనియర్ జర్నలిస్ట్ నూకతోటి శరత్ బాబు, డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ బొడ్డు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గద్దల శివాజీ, ఎన్ ఎస్ బీ ఛానల్ జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు, లిబరల్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఇన్చార్జ్ శోభన్ బాబు, రిటైర్డ్ సబ్ కలెక్టర్ పేరయ్య,ఎమ్మార్పీఎస్ టి.ఆనంద్ మాదిగ,మన కలం ఎడిటర్ కత్తి కళ్యాణ్,ఏపీ సిపిసి క్రాంతి, కే ఎన్ పి ఎస్ జార్జి,ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు,సిపిఐ ఎమ్మెల్ రెడ్ డి సుబ్బారావు, పేరం సత్యం,డి జె ఎఫ్ ఉపాధ్యక్షులు వెంకట్రావు, కొండూరు రవి, పాలపర్తి సతీష్,యెర్రజర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,జయ రావు ట్రెజరర్ నాసిర్,జిల్లా కమిటీ సభ్యులు,నరేష్ ,వంశీ,జాన్సన్,ఇమ్మానియేల్, కృష్ణ బాబు,సూరజ్,మురళీ యూనియన్ సభ్యులు ప్రజా సంఘ నాయకులు జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులకు రూ.200తో ఐపీపీబీ ఖాతా

### - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మా నాయక్

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

ప్రకాశం.. మార్కాపురం జిల్లాల్లోని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న 2,181 మంది ఎస్సీ విద్యార్థులకు ఇంకా బ్యాంకు ఖాతాలు లేవని గుర్తించడమైనదని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మా నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 'తల్లికి వందనం' పథకం కింద ఆర్థిక సహాయాన్ని పొందేందుకు, సదరు విద్యార్థులు రూ.200తో ఇండియన్ పోస్టల్ పేమెంట్స్ బ్యాంకు (ఐపీపీబీ)లో ఖాతాను ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన 2,181 మంది ఎస్సీ విద్యార్థుల పేరిట బ్యాంకు ఖాతాలు లేవని అధికారులు గుర్తించారని ఆయన తెలిపారు. విద్యార్థులకు సంబంధించి ఈకేవైసీ పూర్తవ్వని పక్షంలో, వారి తల్లిదండ్రుల ద్వారా ఈకేవైసీని పూర్తి చేయవచ్చని ఆయన సూచించారు. ఈ ప్రక్రియను ఈ నెల 10వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని కోరారు. నిర్ణీత గడువులోపు అకౌంట్ ఓపెన్ చేయని, ఈకేవైసీ పూర్తి చేయని విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు కాదని ఆయన స్పష్టం చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి

### కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవ వేడుకలు.


**కొమరోలు పెన్ పవర్ జూలై 8**


ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి కొమరోలు మండల వైసీపీ నేతలు కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో వైయస్సార్ జయంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి మండల వైసీపీ కన్వీనర్ మేరిగ రవికుమార్ అధ్యక్షత వహించగా, జడ్పిటిసి సభ్యులు సారె వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని, ఎన్ తిరుపతి రాజు, జాజం వెంకటరమణ, సారే సుజాత, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ వైసీపీ ఎంప్లాయిస్ అండ్ పెన్షన్ విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం, జిల్లా వైసీపీ బీసీ విభాగం కన్వీనర్ సారే జనార్ధన్ నాయుడు, పుల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ వైజా నారాయణరెడ్డి, జిల్లా వైసీపీ డాక్టర్ల విభాగం ప్రతినిధి గోల్కొండ అబ్దుల్ సుభాన్, మండల వైసీపీ జేసీసీ కన్వీనర్ వి మోహన్ రెడ్డి, వైసీపీ జిల్లా మహిళా విభాగం ప్రతినిధి బండారి శిరీష తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి సార్ వెంకట నాయుడు,నాదెళ్ల వెంగయ్య చౌదరి తదితరులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకట నాయుడు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. అందువల్ల వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఇప్పటికీ రెండు రాష్ట్రాలలోని ప్రజలు దైవ స్వరూపునిగా భావించి తమ హృదయాల్లో దాచుకొని ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా డాక్టర్



వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన ఆరోగ్య శ్రీ పథకం, వెలుగొండ ప్రాజెక్టు పనులు, 108,104 వాహనాలు, ఇందిరమ్మ పక్క గృహాల పథకం, ఫీజురీఅం బర్స్మెంట్, రైతు రుణమాఫీ, తదితర తదితర సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయన్నారు. మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను తన ఐదేళ్ల పాలనలో అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిచారని . దీనితో రాష్ట్ర ప్రజలు తండ్రి తనయుల స్వర్ణ యుగాన్ని మర్చిపోలేకున్నారని, అంతేకాక రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పట్టణంతోపాటు పలు గ్రామాలు తరలివచ్చిన మాజీ సర్పంచులు వైసీపీ నేతలు అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటో రైట్, అప్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైసీపీ నేతలు.

# జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల వద్ద విస్తృత భద్రతా చర్యలు - డ్రోన్ కెమెరాలతో పోలీస్ శాఖ నిఘా





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

విద్యార్థులు భద్రతతో, ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో పోలీసు నిఘాను సమర్థవంతమైన భద్రతా చర్యలు పోలీసులు చేపట్టారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్కూల్, కాలేజీ ప్రారంభం, ముగింపు సమయాల్లో పోలీసులు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లే సమయంలో మోటార్ సైకిళ్లు, ఆటోల్లో వేధింపులకు పాల్పడే అకతాయిలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరిగింది. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అనుచిత చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్స్, కాలేజీల వద్ద దింపే సమయంలో పరిసర ప్రాంతాలపై కాస్త శ్రద్ధ చూపాలని, ఏవైనా అనుమానంగా అనిపిస్తే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు వాహనాల్లో ఎక్కే, దిగే సమయంలో డ్రైవర్, క్లీనర్ అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు దాటే సందర్భంలో విద్యార్థులను సురక్షితంగా అవతలి వైపుకు తీసుకెళ్లాలని, బస్సు,ఆటోల్లో అనుమతించిన పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదని పోలీసులు సూచించారు. స్కూల్ ప్రారంభానికి ముందు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయులు స్కూల్ పరిసరాలను కాస్త గమనిస్తే భద్రత మరింత మెరుగవుతుందని పోలీసులు తెలిపారు. అలాగే స్కూల్స్ లేదా కాలేజీల పరిసరాల్లో ఇబ్బందులు కలిగించే లేదా వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వ అబద్ధాల ప్రచారం

### వైఎస్సార్సీపీపై విమర్శలు చేయడం సీఎం దివాళాకోరుతనమే: చింతలపూడి అశోక్ కుమార్





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 08:**

మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొని మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**సీఎం వ్యాఖ్యలపై ఆగ్రహం..**

రాష్ట్ర ప్రభుత్వం తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అబద్ధాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని అశోక్ కుమార్ విమర్శించారు. ఇటీవల తిరుపతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పార్టీని "గొడ్డలి పార్టీ" అని సంబోధించడం ముఖ్యమంత్రి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే తమ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం..**

వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కోట్లాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని, ఆ విషయాన్ని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని అశోక్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న కూటమి ప్రభుత్వం అవాస్తవాలతో కూడిన రాజకీయ విమర్శలను ఆయుధంగా వాడుకుంటోందని ఆరోపించారు. చంద్రబాబు ఎన్ని విమర్శలు చేసినా, ఎంతగా అణచివేయాలని చూసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# యూరియా, డీఏపీ అమ్మకాలు ఏపీఏఐఎంఎస్-2.0 యాప్ ద్వారానే జరపాలి





## ఫెర్టిలైజర్స్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 08:**
యూరియా మరియు డీఏపీ అమ్మకాలు ఏపీఏఐఎంఎస్-2.0 యాప్ ద్వారానే జరపాలని దుకాణదారులకు అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మండలంలో గల పలు ఫెర్టిలైజర్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ బుధవారం నిర్వహించారు. గుడ్లూరు మండలం నందలి ఇన్ పుట్ డీలర్స్ నందు ఏప్రిల్ నుండి జూన్ వరకు జరిగిన యూరియా మరియు డీఏపీ అమ్మకాలను ఇంటర్నల్ స్క్వాడ్ ఆత్మా డీపీడీ బి.మాలకొండయ్య మరియు ఏడీఏ కందుకూరు ఎస్.కె.అబ్దుల్ రహీం లు స్థానిక మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ తనికీలో భాగంగా శ్రీ సుబ్రమణ్యేశ్వర ఫెర్టిలైజర్స్ మరియు హిమబింధు ఫెర్టిలైజర్స్ షాపు నందు అమ్మకాలను, రైతు వారీ బిల్లులు, స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించారు. క్రొత్తగా వచ్చిన రూల్స్ ప్రకారం డీలర్స్ అందరు యూరియా మరియు డీఏపీ అమ్మకాలను తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్-2.0 యాప్ మరియు ఈ-పోస్ మెషీన్ ద్వారా మాత్రమే చెయ్యాలన్నారు. రెండూ అమ్మకాలు ఒకే విధముగా ఉండి, టాలీ అవ్వాలని అన్నారు. ఆ విధముగా కానియెడల శాఖపరమైన చర్యలకు భాధ్యులు అవ్వుదురు అని హెచ్చరించారు. కావున మండలము నందలి డీలర్స్ అందరు తప్పనిసరిగా నియమాలు పాటించాలి అని హెచ్చరించి మండల వ్యవసాయ అధికారి గుడ్లూరు వారికి ఆదేశాలను జారీచేసారు. ఇంటర్నల్ స్క్వాడ్ ఆత్మా డీపీడీ బి.మాలకొండయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి, అధికారులతో నేరుగా సంప్రదించడానికి ఈ యాప్ ఒక వారధిలా పనిచేస్తుందని, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ యాప్ ను తీసుకువచ్చిందని ప్రతి ఒక్క రైతు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, తమ వివరాలను నమోదుచేసుకోవాలన్నారు. పూర్తి వివరాలు, సహాయం కొరకు మీ సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు.

# అల్లినగరంలో పేకాట శిబిరాలపై పోలీసుల వరుస దాడులు


**మొన్న ముగ్గురు, నేడు 9మంది పేకాట రాయుళ్ల అరెస్టు.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 8**
కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై కొమరోలు పోలీసు లు వరుస దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జూదాలు కార్యకలాపాల నివారణకు కొమరోలు ఎస్సై నాగరాజు ఇసుకతంగా పర్యటిస్తూ దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత శనివారం అల్లినగరం గ్రామం వెలుపల పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి పదివేల 580 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కాగా బుధవారం అల్లినగరం గ్రామంలోని హై స్కూలుకు ఎదురుగా కొండ ప్రాంతంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లుగా పక్కా సమాచారం అందడంతో కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో సినిమా పత్తిలో పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడీలు నిర్వహించారు. ఆ సందర్భంగా పేకాట ఆడుతున్న వారిలో 9 మంది పట్టుబడగా మరికొందరు పోలీసులను చూసి పరాయణం చిత్తగించారు అయితే 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1,44,900 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు..మరికొందరు పారిపోయినట్లుగా ఎస్సై నాగరాజు తెలిపారు. పేకాట తదితర జూదాలు నిర్వహించడం,,ఆడటం చట్టరీత్యా నేరమని,అంతేకాక నాటు సారా తయారీ, విక్రయాలు చేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం కూడా చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించి నాన్ వెలబుల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు శివరామకృష్ణ, రాజేష్, రవి కొండలు, హోంగార్డులు పీరయ్య, రాజారావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోయారన్నారు

**దివంగత మహానేత డా॥వై.ఎస్.రాజశేఖర రెడ్డి జయంతి ఘన నివాళులు -వైకాపా ఇంచార్జ్ నాగార్జునరెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, రైతు--పేదల చిరునవ్వు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత. మీ ఆశయాలు, సేవలు, నాయకత్వం తరతరాలకు స్ఫూర్తి. జోహార్ వైఎస్సార్! యని గిద్దలూరు వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ కె నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.
గిద్దలూరు పట్టణం వై.యస్.ఆర్.సర్కిల్ లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి వైఎస్సార్సిపి శ్రేణులు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆయన అమలు చేసిన పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించాయని అన్నారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువగా పనిచేయడం పార్టీ కార్యకర్త బాధ్యత అని ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి 77 వ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి గిద్దలూరు పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాల లో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా కృష్ణ రెడ్డి ,ఆర్టిఐ విభాగ ప్రధాన కార్యదర్శి కడప వంశీధర రెడ్డి,రైతు విభాగ ప్రధాన కార్యదర్శి సూరా స్వామి రంగా రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ విభాగ కార్యదర్శి బద్దీటి ప్రవీణ్ కుమార్ ,రాష్ట్ర గ్రీవెన్స్ విభాగ సంయుక్త కార్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,జెడ్పీటీసీ పగడాల శ్రీరంగం , సీనియర్ నాయకులు భూమా నరసింహా రెడ్డి , మండల కన్వీనర్లు మానం బాలి రెడ్డి ,బత్తెం ఓబుల్ రావు ,యేలం మురళీకృష్ణ , ఎంపీటీసీలు,పలువురు గ్రామ/వార్డ్ పార్టీ అధ్యక్షులు,అనుబంధ విభాగ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్యాడర్ తో కె.పి గిద్దలూరు నియోజకవర్గంలో చరిత్ర సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం



**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**
గిద్దలూరు, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కె.పి. నాగార్జున రెడ్డి పార్టీ కార్యకర్తలకు మరింత చేరువగా ఉండేందుకు, వారి సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు క్యాడర్ తో కె.పి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలోని ప్రతి వైసీపీ కార్యకర్తను కలిసి, వారి గురించి తెలుసుకుని, వారి సమస్యలను వినేందుకు సిద్ధమయ్యారు.

**కార్యకర్తలే పార్టీకి ప్రాణం**
పార్టీ బలం అంటే కేవలం నాయకులు కాదు,క్రింది స్థాయిలో పనిచేసే కార్యకర్తలేనని కె.పి. నాగార్జున రెడ్డి ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అందుకే ఈ క్యాడర్ తో కె.పి" కార్యక్రమం ద్వారా గ్రామం వారీగా ప్రతి కార్యకర్త దగ్గరికి వెళ్లి, వారి కుటుంబ వివరాలు, వారి సమస్యలు, స్వయంగా తెలుసుకోనున్నారు. కార్యకర్తల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

**గ్రామం వారీగా పర్యటన**
ఈ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలను కవర్ చేసేలా ప్రణాళిక సిద్ధం చేయబడింది. ప్రతి వారం 2 నుంచి 3 గ్రామాల చొప్పున, కార్యకర్తలు సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రతి గ్రామంలో కనీసం ఒకటి నుంచి రెండు గంటల పాటు కార్యకర్తలతో మాట్లాడుతారు . ఈ సమావేశాల్లో స్థానిక నాయకులు, బూత్ ఇంచార్జిలు, వార్డు ఇంచార్జిలు, సాధారణ కార్యకర్తలు పాల్గొంటారు.

**సమస్యల సేకరణ, పరిష్కారానికి కృషి..:** ప్రతి కార్యకర్త నుంచి వ్యక్తిగతంగా సమస్యలను సేకరించి కుటుంబ సమస్యలు, గ్రామ స్థాయి సమస్యలు, పార్టీ కార్యకలాపాల్లో ఎదురవుతున్న అడ్డంకులు వంటి అంశాలను సేకరించిన సమాచారాన్ని వర్గీకరించి, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు జరిపి అవి పరిష్కరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గ్రామ స్థాయి సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, త్వరిత పరిష్కారానికి కృషి చేస్తురు.

**పార్టీ బలోపేతానికి కార్యక్రమం**
క్యాడర్ తో కె.పి" కార్యక్రమం కేవలం కార్యకర్తల సమస్యలు పరిష్కరించడానికే కాకుండా, గిద్దలూరు నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది.కార్యకర్తల నుంచి పార్టీ కార్యకలాపాలపై సూచనలు, అభిప్రాయాలు సేకరించనున్నారు .బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలు ఎలా మెరుగుపరచాలి, కొత్త కార్యకర్తలను ఎలా చేర్చుకోవాలి, ప్రజల్లో పార్టీ ఇమేజ్ ఎలా పెంచాలి వంటి అంశాలపై చర్చించనున్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు..బీ** క్యాడర్ తో కె.పి" కార్యక్రమం విజయవంతంగా కొనసాగేలా. త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలను కవర్ చేసి, ప్రతి కార్యకర్తను కలిసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా పార్టీ కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి, కార్యకర్తలకు అవసరమైన సహాయం అందించడానికి కృషి చేస్తామని కె.పి. నాగార్జున రెడ్డి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు మరింత చేరువగా ఉండేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు కె.పి. నాగార్జున రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా ఉందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నరు.

# కొమరోలు వైసీపీ యూత్ ఆధ్వర్యంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవ వేడుకలు

**ఆంజనేయస్వామి ఆలయ కూడలి వద్ద బాణసంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వైసీపీ నేతలు కార్యకర్తలు.**





**కొమరోలు పెన్ పవర్ జూలై 8**
ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవ వేడుకలు బుధవారం కొమరోలు వైసీపీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం సాయంత్రం కొమరోలు వైసీపీ యూత్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవ వేడుకలను నిర్వహించారు ఆ కార్యక్రమానికి కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని, ఎన్ తిరుపతి రాజు, జిల్లా వైసీపీ ప్రచార కమిటీ కన్వీనర్ చెదుళ్ళ రమణారెడ్డి, తదితర నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా వైసీపీ యూత్ నేతలు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. వేదిక వద్ద ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యకర్తలు వైయస్ రాజశేఖర్ రెడ్డి అమర్ రహే, వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వేదికపై ఏర్పాటుచేసిన భారీ కేకును ముఖ్య అతిథులు కార్యకర్తల హర్షధ్వనాలు,కేరింతలు, నినాదాల మధ్య కట్ చేసి పంచిపెట్టారు. స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మరపురాని మహానేత అని, ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు, తద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముఖ్య అతిథులు ఉపన్యాసించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల వైసీపీ యూత్ నాయకులు కార్యకర్తలు వైయస్సార్,వైసిపి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి జయంతి వేడుకలు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 8**
తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి క వైసీపీ నేతలు కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం దానికి నట్రాజ్ సెంటర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో వైయస్సార్ జయంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. అందువల్ల వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఇప్పటికీ రెండు రాష్ట్రాలలోని ప్రజలు దైవ స్వరూపునిగా భావించి తమ హృదయాల్లో దాచుకొని ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన ఆరోగ్య శ్రీ పథకం, వెలుగొండ ప్రాజెక్టు పనులు, 108,104 వాహనాలు, ఇందిరమ్మ పక్క గృహాల పథకం, ఫీజురీఅం బర్స్మెంట్, రైతు రుణమాఫీ, తదితర తదితర సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను తన ఐదేళ్ల పాలనలో అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిచారని . దీనితో రాష్ట్ర ప్రజలు తండ్రి తనయుల స్వర్ణ యుగాన్ని మర్చిపోలేకున్నారని, అంతేకాక రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మా యల్లేష్ చిట్టి వెంకటేశ్వర్ రెడ్డి గుండారెడ్డి రమణారెడ్డి అల్లు రాంభూపాల్ రెడ్డి జె సుబ్బారెడ్డి. ఓంటేరు నాగేశ్వరావు ఓంటేరు శ్రీను. వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ నగరాలు సుస్థిర పట్టణాభివృద్ధి పై మాగుంట అధ్యక్షతన సమావేశం




**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 08**
ఢిల్లీ లోని పార్లమెంట్ భవనం లోని మెయిన్ కమిటీ హాల్ లో గృహ.. పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వారసత్వ నగరాలు.. మతపరమైన ప్రాముఖ్యత కలిగిన నగరాల సుస్థిర పట్టణాభివృద్ధి' అనే అంశాలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, 'ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సభ్యులతో పర్యాటక, ఆతిథ్య మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టితో అనే అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.


# అల్లినగరంలో పేకాట శిబిరాలపై పోలీసుల వరుస దాడులు

**మొన్న ముగ్గురు, నేడు 9మంది పేకాట రాయుళ్ల అరెస్టు.**




**కొమరోలు పెన్ పవర్ జూలై 8**
కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై కొమరోలు పోలీసు లు వరుస దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జూదాలు కార్యకలాపాల నివారణకు కొమరోలు ఎస్సై నాగరాజు ఇసుకతంగా పర్యటిస్తూ దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత శనివారం అల్లినగరం గ్రామం వెలుపల పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి పదివేల 580 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కాగా బుధవారం అల్లినగరం గ్రామంలోని హై స్కూలుకు ఎదురుగా కొండ ప్రాంతంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లుగా పక్కా సమాచారం అందడంతో కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో సినిమా పత్తిలో పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడీలు నిర్వహించారు. ఆ సందర్భంగా పేకాట ఆడుతున్న వారిలో 9 మంది పట్టుబడగా మరికొందరు పోలీసులను చూసి పరాయణం చిత్తగించారు అయితే 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1,44,900 రూపాయలను కార్లను స్వాధీనం చేసుకున్నారు..మరికొందరు పారిపోయినట్లుగా ఎస్సై నాగరాజు తెలిపారు. పేకాట తదితర జూదాలు నిర్వహించడం,,ఆడటం చట్టరీత్యా నేరమని,అంతేకాక నాటు సారా తయారీ, విక్రయాలు చేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం కూడా చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించి నాన్ వెలబుల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు శివరామకృష్ణ, రాజేష్, రవి కొండలు, హోంగార్డులు పీరయ్య, రాజారావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానమునకు కదిరి బాబురావు 1,00,000/- రూపాయలు విరాళం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 8**
మండలంలోని దర్శితిమ్మక్క పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మన్నేలపల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు 1,00,000/- రూపాయలు విరాళం ఇచ్చారు. బుధవారం శీలంవారిపల్లి గ్రామంలో కదిరి బాబురావు సోదరుడు కదిరి పార్ధసారధి దేవస్థానం కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు,ప్రకాశ్ రావు, పార్ధసారధి, బాలకృష్ణ లకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్ది దేవయ్య, ఉద్ది రమణయ్య, ఉద్ది బాల రత్తయ్య, యర్రం శెట్టి కృష్ణయ్య, పోర్ల రత్తయ్య, పోర్ల రవి బాబు, సిర నాగేశ్వరరావు, పోర్ల రమణయ్య,ఖాసీం, మాధవ,తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్ కల్పించాలి

**పొన్నలూరు పెన్ పవర్ జులై 8**
మండలంలోని విప్పగుంట, మాలపాడు గ్రామాలలో బుధవారం కౌమార దశ గర్భాదారణపై ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమార దశలో గర్భధారణలను అరికట్టి బాలికలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. చిన్నవయసుల్లో గర్భాధారణ తల్లి, శిశువు ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు బాలికల చదువుకు ఆటంకంగా మారుతుందని తెలిపారు. బాల్యావాహలను అరికట్టడం ద్వారా కౌమార గర్భధారణలను సమర్ధవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ సుభాషిని, శ్రీదేవి, వాణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్



**త్రిపురాంతకం పెన్ పవర్ జులై 08**

దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకల త్రిపురాంతక మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ నందు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.మధ్య భారీ కేకును కట్ చేసి వైయస్సార్ అభిమానులందరు సంక్షేమ పాలనను సర్మించుకున్నారు . ఈ సందర్భంగా మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలైన ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు ఫీజు రీయింబర్స్మెంట్, అన్నిటికంటే ముఖ్యంగా 108 మొదలగు పథకాలను పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధే దేయంగా భావించి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దేశంలో కెల్లా ఒక్క రాజశేఖర్ రెడ్డికి మాత్రమే ఈ ఘనత దక్కుతుందని, స్వతంత్రం వచ్చినాక ఇంత దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రిని చూడము చూడబోము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీమండల కన్వినర్ పోలీరెడ్డి, త్రిపురాంతకం సొసైటీ ప్రెసిడెంట్ దగ్గుల గోపాల్ రెడ్డి, యువ నాయకుడు సింగారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ త్రిపురాంతకేశ్వర గుడి చైర్మన్ మల్లికార్జున,మండల బూత్ కన్వినర్ శేషం రంగబాబు నాయుడు, ముడివేముల మాజీ సర్పంచ్ రాధాకృష్ణ మూర్తి, పబ్బిశెట్టి మల్లికార్జున, వైస్సార్సీపీ నాయకులు బాబురావు , మహిళా నాయకురాలు సరళ కుమారి, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

విద్యుత్ మరమ్మత్తు పనుల కారణంగా గురువారం ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు అమరావతి నగర్, మధురనగర్, ద్వారకానగర్, లింగారెడ్డి అపార్ట్మెంట్, లక్ష్మీనగర్, ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి పాండురంగా రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# ఓటరు జాబితా పై అవగాహన కార్యక్రమం



**పొన్నలూరు పెన్ పవర్ జులై 8**

స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల అమలు, సంస్థాగత బలోపేతం, ఓటరు జాబితాల పరిశీలన తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ప్రత్యేక ఓటరు సర్వే కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలంత చురుగ్గా పాల్గొనాలని ప్రతి ఒక్క పేరును పరిశీలించి అవసరమైన సవరణలు జరిగేలా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, ఎర్ర నరేంద్ర కుమార్, మన్నేం రమణయ్య, ఉన్నం శ్రీనివాసరావు, పల్లపోతు రమేష్ బాబు, జి రమణా రెడ్డి, రాఘవరెడ్డి, చిన్నప్ప నాయుడు, కుంకు సురేష్, దాసరి కృష్ణారావు, అనుమోలు సుధాకర్ బాబు, గంధం నరసయ్య, రమేష్ బాబు, సుబ్బారావు, యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కు ఏపీ జేఏసీ**

**అమరావతి జిల్లా శాఖ వినతి పత్రం సమర్పణ**



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

ఉద్యోగులకు కోటూరు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నూతన పిఆర్సి ని నియమించి ఐ ఆర్ ను ప్రకటించాలని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ జి.ఆంజనేయులు, జిల్లా వైస్ చైర్మన్ యు. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ను ఏపీ జేఏసీ అమరావతి జిల్లా శాఖ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం జిల్లా జేఏసీ సమావేశం నిర్వహించి భవిష్యత్తు లో ఏపీ జేఏసీ అమరావతి చేపట్టే న్యాయమైన పోరాటం లో ఉద్యోగులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎస్.పోలయ్య, జిల్లా ట్రెజరర్ జెబీఎస్. కుమార్, మహిళా విభాగం నాయకులు యన్. జయలక్ష్మి, యన్ . శ్రీదేవి, పి.గాయత్రి, షేక్. అన్వర్ జాన్, షేక్. హసీనా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా విద్యుత్ వాడితే కఠిన చర్యలు

**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూలై 8**

అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం మండల పరిధిలో 25 బృందాలుగా ఏర్పడి విస్తృత తనిఖీలు చేపట్టారు. విద్యుత్తును అక్రమంగా వినియోగించిన వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా ఐదు లక్షల ముప్పై నాలుగు వేలు అపరాధరసం విధించినట్లు ఒంగోలు పర్యవేక్షణ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ తనిఖీకి 12 మంది అధికారులు 56 మంది విద్యుత్ సిబ్బంది 25 బృందాలుగా ఏర్పడి మండలంలోని 21 పంచాయితీలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. మీటర్ ఉండి విద్యుత్ చౌర్యము నకు పాల్పడుతున్న ఎనిమిది మందికి 92,000 అనుమతి కన్నా అధిక కేటగిరీలో విద్యుత్ వాడుకుంటున్న ఆరుగురికి 82,000 అనుమతి మించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 83 మందికి మూడు లక్షల అరవై వేల రూపాయలు మొత్తం 5 లక్షల 34 వేల రూపాయలు విధించినట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను 9440812358 9440812359 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



టి హైమావతి , ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తింటి వీరయ్య , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కందుకూరు రూరల్ విజయ బాబు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కందుకూరు టౌన్ రాఘవేంద్ర రావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగరాయకొండ యుగంధర్ విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, విజిలెన్స్ ఏ ఐలు కోటయ్య మరియు కోటేశ్వరరావు మరియు విద్యుత్ శాఖ కందుకూరు డివిజన్ కు సంబంధించిన ఆపరేషన్ విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుల్ని ఇబ్బంది పెట్టే కంపెనీలపై కఠిన చర్యలు

**కనీస మద్దతు ధరకు పొగాకు కొనాల్సిందే - సిఎం చంద్రబాబు నాయుడు**

**- సచివాలయంలో పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష - పాల్గొన్న జిల్లా ప్రజాప్రతినిధులు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఏపీలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సీఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపి తీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటీసీ లిమిటెడ్, గాడ్ ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ మెట్రిక్ టన్నుల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా.. ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ మెట్రిక్ టన్నుల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సీఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు చేశామని... దానికి తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ 77వ జయంతి వేడుకలు





**దొనకొండ జూలై 8 పెన్ పవర్**

మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు దర్శి నియోజకవర్గం శాసనసభ్యుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ సిపి కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ అపర భగీరథుడు మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర నలుమూలల నుండి ఆ మహనీయుడునీ గుర్తు చేసుకుంటూ పండగ వాతావరణం లా ఉందని, ఆయన ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ జలయజ్ఞం ఆరోగ్యశ్రీ లాంటి అనేక పథకాలకు ప్రజల్లో ఇప్పటికీ ఆదరణ ఉండటం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. జై వైయస్సార్ అంటూ స్లొగన్స్ తో ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు

**రోడ్లకు ఇరువైపులా చిరు వ్యాపారాలు సాగించుకునే వ్యాపారస్తులకు కొమరోలు ఎస్ఐ నాగరాజు హెచ్చరికలు.**

**కొమరోలు పెన్ పవర్ జూలై 8**

రోడ్డు మార్జిన్ లపై తోపుడు బండ్లు పెట్టుకొని చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా వ్యాపారాలు సాగించుకోవాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు చిరు వ్యాపారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. బుధవారం సాయంత్రం ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో చిరు వ్యాపారులతో ఎస్సై నాగరాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు మార్జిన్లలో తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారాలు సాగించుకునే చిరు వ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ వ్యాపారాలు సాగించుకోవాలని ఆయన కోరారు. తోపుడుబండ్లను మార్జిన్లు దాటి రోడ్డు అంచుల వద్దకు చేర్చటం, కొనుగోలుదారులను తోపుడుబండ్ల చుట్టూ గుంపులు గుంపులుగా ఉంచటం, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం లాంటి చర్యలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే వ్యాపారులపై పెట్టి కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. వాహన రాకపోకలకు,పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తోపుడుబండ్లను రోడ్డు అంచులకు



దూరంగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాధించుకోవాలని ఎస్ఐ నాగరాజు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో చిరు వ్యాపారులతో పాటు పోలీస్ కానిస్టేబుల్ హోంగార్డులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 11న మెగా జాబ్ మేళా

**- తెదేపా రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు వెల్లడి**

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

ముస్లింల సంక్షేమ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన విజయవాడ లోని వన్ టౌన్ లో మైనారిటీస్ నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు షేక్ కఫిల్ బాషా, పఠాన్ హనీఫ్ ఖాన్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మౌలానా షేక్ ఆబిద్ ఖాస్మీ, షేక్ అజీమున్నీసా లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2500 నుంచి 3000 మంది యువత కు ఉద్యోగాలు కల్పించే ద్యేయంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 18 నుండి 40 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగ మైనారిటీలకు (ముస్లింలు, క్రిస్టియన్లు, జైనులు, బౌద్ధులు, సిక్కులు, పార్శికులు) ఉపాధి కల్పించడం లక్ష్యంగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జాబ్ మేళాను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ.. యువకులు 2026 జూలై 11వ తేదీ (శనివారం) ఉదయం గం 09.00 లకు విజయవాడ లోని 1వ టౌన్, ఇస్లాంపేట రైల్వేస్టేషన్ 10వ నెంబర్ ప్లాట్ ఫాం దగ్గర గల షాజాహూర్ ముసాఫిర్ ఖానా లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు హాజరు కావాలని కోరారు. ఈ జాబ్ మేళా లో సుమారు 60 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం యువత ఈ జాబ్ మేళా ను ఉపయోగించుకోవాలని వారు కోరారు. జాబ్ మేళా కోసం ఆన్లైన్ విధానంలో అభ్యర్థుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ముస్లిం సంక్షేమ పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సంకల్పించిన జాబ్ మేళా యువత కు మంచి అవకాశంగా భావించి వినియోగించుకోవాలని మైనారిటీ నాయకులు నాయకులు కోరారు. మరిన్ని వివరాల కొరకు ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు సంతపేటలో గల మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం సిబ్బందిని సంప్రదించాలని వారు కోరారు.

# మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు సత్వరం మంజూరు చేయాలి

**- బ్యాంక్ అధికారులకు జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశం**





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలను సత్వరం మంజూరు చేయాలని కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. బ్యాంకులకు సమర్పించిన మైక్రో క్రెడిట్ ప్లాన్ లను పెండింగ్ లేకుండా ఆమోదించాలన్నారు. బుధవారం ప్రకాశం భవనంలో డి.ఆర్.డి.ఏ. - వెలుగు శాఖపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బ్యాంకుల ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణాలు, రికవరీ, ఉన్నతి, పీఎం - ఏ.జె.ఏ.వై, ట్రై కార్, స్త్రీ నిధి, జీవనోపాధి పథకాల అమలుపై ఆయన సమీక్షించారు. డిఆర్డిఏ అధికారులు ఆయా విభాగాల వారీగా సాధించిన పురోగతిని కలెక్టరుకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలోని మహిళలు కచ్చితంగా సమావేశాలకు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ లకు ఆమోదం తెలపటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే బ్యాంకు మేనేజర్లపైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనే లక్ష్యంపై ప్రభుత్వం దృష్టి సారించినందున బ్యాంకర్లు కూడా సత్వరం స్పందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి నారాయణ, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జెడి శ్రీనివాసరావు, ఎల్.డి.ఎం. రమేష్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ. డిపిఎంలు, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com